

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 22 మే 2025 | 8 పేజీలు

జోనల్ మాస్టర్ ప్లాన్‌కు నివేదికలు రూపొందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా పరిధిలోకి వచ్చే శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ అభయారణ్యం, శ్రీ వెంకటేశ్వర నేషనల్ పార్క్ ప్రాంతాల ఎకో సెన్సిటివ్ జోన్ కు సంబంధించి రూపొందించనున్న జోనల్ మాస్టర్ ప్లాన్ కొరకు వారంలోగా పటిష్టమైన నివేదికలను రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాటు సబ్ డీఎఫ్ఓ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోకి వచ్చే శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ అభయారణ్యం, ఎస్వీ నేషనల్ పార్క్ ప్రాంతాల ఎకో సెన్సిటివ్ జోన్‌కు సంబంధించి రూపొందించాల్సిన జోనల్ మాస్టర్ ప్లాన్ అంశంపై కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, చిట్వేలు మండలాల పరిధిలో 185.42 చదరపు కిలోమీటర్ల మేర శ్రీ పెనుశిల లక్ష్మినరసింహ అభయారణ్యం, అలాగే ఓబులవారిపల్లి, కోడూరు, చిట్వేలు మండలాల పరిధిలో 87.02 చదరపు కిలోమీటర్ల మేర ఎస్వీ నేషనల్ పార్క్ విస్తరించి ఉందన్నారు.

2 లో

యోగాతో ఆరోగ్య యోగం

- యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి
- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- కడపలో ఉత్సాహవంతంగా ప్రారంభమైన 11వ ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలో కర్టెన్ రైసర్ కార్యక్రమం

2 లో

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: యోగాతోనే.. సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. బుధవారం కడప ఇండోర్ స్టేడియం నందు కర్టెన్ రైసర్ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగామంత్" నేట నుంచి

మానవునికి యోగ సంజీవని లాంటిది

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి: మానవునికి యోగ సంజీవని లాంటిదని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు .అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నమయ్య జిల్లా కేంద్రంలో బుధవారం యోగా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాయచోటి పట్టణంలోని డైట్ మున్సిపల్ పార్క్ లో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ వో మధుసూదన్ రావులు ముఖ్య అతిథులుగా హాజరై యోగాసనాలు చేసి, ప్రజలకు యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాలు మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు నెలరోజుల పాటు కొనసాగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ ఉదయం వేర్వేరు ప్రాంతాల్లో యోగా

2 లో

సజ్జల కుటుంబీకులు భూమేత

• 63ఎకరాల ఆక్రమిత భూములు స్వాధీనానికి ప్రభుత్వం ఉత్తర్వులు

2 లో

విశాలాంధ్ర బ్యూరో-కడప: వైఎస్సార్ కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలోని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబీకులు ఎస్టేట్‌లో ఆక్రమిత భూములను ప్రభుత్వం స్వాధీనానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లా అధికార యంత్రాంగం గురువారం భూములు స్వాధీనానికి సమాయత్తం అవుతోంది.. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. సజ్జల కుటుంబం చింతకొమ్మదిన్నె మండలం సర్వే నెంబరు 1,629లో 11వేల ఎకరాల భూమి వుంది. అందులో 63 ఎకరాల సజ్జల కుటుంబ సభ్యులు ఆక్రమించి ఎస్టేట్ నిర్మించుకున్నారని ప్రధాన అభియోగం. దీని పై సజ్జల కుటుంబీకుల భూములు ఆక్రమించారని 2022 నుంచి రాజా నాయక్ అనే స్థానికుడు పలు మార్లు గత ప్రభుత్వ హయంలో కూడ ఫిర్యాదు చేశారు. అయిన అప్పట్లో వై.సి.పి ప్రభుత్వం పట్టించు కోలేదు. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా గత వై.సి.పి ప్రభుత్వ హయంలో అధికారులు ఆ ఎస్టేట్ పై కన్నెత్తి చూడ లేదు. నేడు ఎన్.డి.ఏ కూటమి అధికారంలోకి రావడంతో రాజానాయక్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈ భూముల వ్యవహారంపై డిప్యూటీ ముఖ్యమంత్రి కె పవన్ కల్యాణ్ స్పందించి సజ్జల కుటుంబ సభ్యుల ఆధీనంలో వున్న భూముల్లో ఎంత మేర రక్షిత అటవీ ప్రాంతం వుందో సమగ్ర విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రక్షిత అటవీ ప్రాంతాన్ని కలిపేసుకుని ఆక్రమించారనే సమాచారం పై సమగ్ర విచారణ జరిపాలని ఆదేశించారు. మొత్తం ఎంత మేర అటవీ భూమి ఆక్రమించుకున్నారు, అవి ఎవరి ఆధీనంలో వున్నాయి. వన్యప్రాణులకు ఎలాంటి హానీ కలిగించి వంటీ అంశాలను నివేదికలో పొందు పరచాలని ఆదేశించారు. కలిసి అటవీ

కామన్ యోగా ప్రోటోకాల్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో "కామన్ యోగా ప్రోటోకాల్" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌లు ఆవిష్కృతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన జీవితాన్ని మనమే ఆరోగ్యంగా తీర్చి దిద్దుకోవాలి ఇందుకు ఉపకరించే విద్య యోగా విద్య అన్నారు. మనిషి వ్యక్తిత్వ వికాసానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డా.శేఖర్ రాజు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా.మురళి బాబు, డా.రామ్మూర్తి, యోగా తెరపిస్ట్ పెంచల ప్రసాద్, డా.రంగనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

• జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి • జిల్లా వ్యాప్తంగా రెండు దశల్లో 20లక్షల మొక్కల పెంపకం లక్ష్యం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా అభివృద్ధిలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 20 లక్షలు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూంహాల్లో డీఎఫ్ వినీత్ కుమార్ తో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మొక్కల పెంపకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... జిల్లాలో రెండు దశలలో జూన్ 27వ తేదీ పది లక్షల మొక్కలు, ఆగస్టు 29వ తేదీన పదిలక్షలు మొక్కల పెంపకం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శరవేగంగా పూర్తి చేసేందుకు తగు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో లక్ష్యానికి చేరువగా అడుగులు వేయాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. ప్రకృతి సమతుల్యత పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సామాజిక అటవీ సంస్థ వారు మొక్కలు పంపిణీ చేయాలని, జిల్లా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో అధికారులను, ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. రహదారుల పక్కన, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంస్థల కార్యాలయాల్లోనూ, చెరువుగట్టులు, ప్రభుత్వ భూములు వంటి అనుకూల ప్రాంతాలలో మొక్కలను విరివిగా నాటేందుకు సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా పర్యాటకశాఖ అధికారి సురేష్, అటవీ శాఖ అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

లక్ష్మి రెడ్డి కుటుంబ ప్రతిష్టను దిగజార్చడం ఎవరికి సాధ్యం కాదు

- తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సీనియర్ నాయకుడు లక్ష్మి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: తెలుగుదేశం పార్టీలో మినీ మహానాడు కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి ఫేక్ ఆడియో వీడియో సృష్టించి వైఎస్ఆర్సిపి పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని కార్యకర్తలకు వినిపించడం చాలా విడ్డూరంగా ఉన్నదని టిడిపి సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అలంకానిపల్లి లక్ష్మిరెడ్డి మండిపడ్డారు. బుధవారం ఈ సందర్భంగా వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1996 నుండి 2025 వరకు తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేశాం 30సంవత్సరాల నుంచి అలంకాని పల్లిలో ఓటమి లేకుండా గెలిచామన్నారు. తెలుగుదేశం పార్టీని ఓడించాలని వీరోచితంగాను అన్ని శక్తులను ఉపయోగించి మమ్మల్ని అనగదొక్కాలని చూశారన్నారు. కానీ పార్టీ కార్యకర్తల వలన మా కుటుంబ కష్టం వలన తెలుగుదేశం పార్టీ అండవలన ఇప్పటికే అలంకానిపల్లిలో ఓటమి అనేది లేకుండా గెలుపొందా మన్నారు. కాబట్టి ఇప్పుడు వచ్చిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి లేనిపోని మా పైన సృష్టించి ప్రజలకు కార్యకర్తలకు మధ్య గందరగోళం సృష్టించి ఏదో లబ్ధి పొందాలని చూడడము ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మేము ఎప్పటికీ పార్టీ విధేయుడినాన్నారు. అనంతరం టిడిపి కార్పొరేటర్ ఉమాదేవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసము మా కుటుంబం ఎన్నో కష్టాలను ఆర్థిక ఇబ్బందులను అధికారికంగానూ ఎంతో అణచివేయబడి ఎన్నో బాధలను ఎన్నో కేసులను ఎదుర్కొన్నమన్నారూ పార్టీ కోసము రక్తప్రాణాలను అర్పించామన్నారు. మమ్మల్ని కించపరచడం మీకు ఆనందం అనుకుంటే అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నానురూ కాబట్టి 44వ మహానాడును కడప జిల్లాలో చేయడము చాలా సంతోషకరం ఈ మహా నాడు పండక్కు అందర్నీ కలుపుకొని పోవాలి కానీ ఇలా కార్యకర్తలను ప్రజలను వేరు చేయడము అక్కడక్కడ దాడులు చేయడం. మంచిది కాదన్నారు. అధికారాన్ని ఉపయోగించి ప్రజలను అనుగదొక్కాలను అది రాక్షస ఆనందమే తప్ప నాయకులు లక్షణాలు కాదన్నారు. కాబట్టి ఎమ్మెల్యే మాధవి, వాసు అన్న ఇప్పటికైనా నిజాలు తెలుసుకోండి ఎప్పటికైనా మేము తెలుగుదేశం పార్టీకి కడపలో పనిచేస్తాం అంతేకానీ వెనకడు వేసేదే లేదు పార్టీని మహానాడును ఓ గొప్ప పండగగా నిర్వహిస్తామని ఎలాంటి అపోహలను నమ్మవద్దని నీకు జ్ఞాపకం చేస్తున్నామనీ తెలిపారు.

సజ్జల కుటుంబీకులు భూమేత

మొదటి పేజీ తరువాయి

భూముల సంరక్షణకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరు విచారణకు ఆదేశించారు. సజ్జల కుటుంబ సభ్యుల భూ ఆక్రమణల పై కడప ఆర్.డి.ఓ జాన్ ఇర్విన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీ కృష్ణ, బద్వేలు సబ్ డివిజనల్ అటవీ అధికారి స్వామి వివేకానందలతో కూడిన త్రిసభ్య కమిటీ ఇచ్చిన తుది నివేదికను జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ఇటీవల సమర్పించింది. దీనిపై విచారణ నిర్వహించిన ఉన్నతాధికారులు సజ్జల ఎస్టేట్ కు చెందిన 184 ఎకరాల్లో 63ఎకరాల ఆక్రమిత భూమి వుందని నిర్ధారించారు. ఇందులో 52.40 ఎకరాల అటవీ భూమి కూడ వుంది. దీని పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. కలెక్టర్ నివదిక ఆధారంగా సజ్జల కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. చింతకొమ్మదిన్నె మండల తహశీల్దార్ ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టారు.. 63ఎకరాలకు రెవిన్యూ సిబ్బంది హద్దులు పాతి, బోర్డులు పెట్టే చర్యల్లో నిమగ్నమయ్యారు.. ఇందులో 52.40 ఎకరాల అటవీ భూమిని ఆ శాఖకుఅప్పగించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ కూడ చింతకొమ్మదిన్నె తహశీల్దార్ కు అటవీశాఖకు సంబంధించిన భూములను ఆ శాఖకు అప్పగించాలని ప్రొసిడింగ్ కూడ ఇచ్చారని అటవీ అధికారులు ధృవీకరించారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు రికార్డు పరంగా అటవీశాఖ కు ఆ భూములు అప్పగించనున్నా సజ్జల కుటుంబ సభ్యులు ఆ భూములను ఎప్పుడెప్పుడు, ఎలా ఆక్రమించారో సవివరంగా ఆ నివేదికలో పొందు పరిచింది. సజ్జల రామకృష్ణారెడ్డి అన్న కుమారుడు సజ్జల సందీప్ రెడ్డితో పాటు మరో ఆరుగురు కుటుంబ సభ్యులను ఆక్రమణదారులుగా కమిటీ నిగ్గుతేల్చినట్లు తెలిసింది. వారి ఆక్రమణలో వున్న భూములను తక్షణం స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కాగా జిల్లా కలెక్టర్ పేరుతో ఆ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. చింతకొమ్మదిన్నెలోని సర్వే నెంబరు 1629 పార్ట్ విస్తీర్ణం ఏ 52.40 సెంట్ల ఫారెస్ట్ రిజర్వుప్రభుత్వం స్థలంగా కలదు. కావున ఇందులో ఎవరు అనుమతి లేకుండా ప్రవేశించ కూడదని, అలా ప్రవేశిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ భూముల్లో బ్యానర్ ఏర్పాటు చేశారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారకనాథ నాయుడు సస్పెన్షన్

విశాలాంధ్ర-రాయచోటి: మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్గా పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు లంచం తీసుకొని మోసం చేసినందుకు గాను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ను సస్పెండ్ చేశారు. మదనపల్లి మండలం కోళ్ల బైలు-1 గ్రామపంచాయతీ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా (గతంలో వాల్మీకిపురం మండలం కుర్పర్తి సచివాలయంలో పనిచేసిన) పని చేస్తున్న డి.ద్వారకనాథ్ నాయుడు వాల్మీకిపురం మండలం కుర్పర్తి గ్రామానికి చెందిన రెడ్డప్ప, హరీష్ లకు ప్రధానమంత్రి యోజన పథకం కింద 06 లక్షల రుణం మంజూరు చేయిస్తానని రూ.30 వేల రూపాయలను వారిద్దరి దగ్గర నుండి తీసుకొని, 49 వేల రూపాయలను ఫోన్ పే ద్వారా వారి దగ్గర నుండి తీసుకొని ఫేక్ ఐడి కార్డులను, నకిలీ రుణ మంజూరు లేఖలను చూపించి వారిని మోసం చేసినట్లుగా ఏప్రిల్ 28న జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో రెడ్డప్ప, హరీష్ లు జిల్లా కలెక్టర్కు అర్జీ సమర్పించారు. కలెక్టర్ వెంటనే స్పందించి వారు పెట్టుకున్న అర్జీపై పూర్తిస్థాయి నివేదికను అందజేయాలని మదనపల్లి ఎంపీడీవోను ఆదేశించారు. సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ మోసం చేసినట్లుగా నిర్ధారణ చేస్తూ మదనపల్లి ఎంపీడీవో ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా సదరు వెల్ఫేర్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేశారు. మదనపల్లె మండల ఎంపీడీవోను తగిన చర్యలు తీసుకొని నివేదికను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారికి పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ముందస్తు అనుమతి లేనిదే డి.ద్వారకనాథ్ నాయుడు గ్రామాన్ని విడిచి వెళ్లరాదని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మెరుగైన విద్యుత్ సరఫరా !

- అవాంతరాలకు బ్రేక్
- ఎమ్మెల్యే 'ఆది' సూచనలతో సాధ్యం
- ప్రజల్లో హర్షాతిరేకం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: ఎర్రగుంట్ల మండలంలో విద్యుత్ శాఖ అధికారులు తరచూ సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలను అధిగమించి నాణ్యమైన విద్యుత్ను వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. ఎర్రగుంట్ల పట్టణం, మండలంలోని కలమల్ల, తుమ్మల పల్లె, వలసపల్లె గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో 100 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో 5చోట్ల 160 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో పాటు నూతనంగా మూడు ప్రాంతాల్లో 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను కూడా ఏర్పాటు చేశారు. అలాగే 25 ఇనుప స్థంభాల మార్పు పనులు చేపట్టి పూర్తి చేశారు. దీంతో పాటు సుమారు 10కి.మీ. మేర నూతనంగా విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారు. అలాగే సుమారు 9కి.మీ. మేర కేబుల్ వైర్ మార్పు పనులు పూర్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ప్రత్యేక చొరవ చూపి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో చర్చించిన పిదప పనులు సాధ్యమయ్యాయి. ఫలితంగా ఎర్రగుంట్ల మండలంలో తరచూ ఏర్పడే విద్యుత్ సరఫరా అవాంతరాలకు బ్రేక్ పడినట్లు అయింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

యోగాతో ఆరోగ్య యోగం

మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ - 2025" లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో.. యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ను నెల రోజులపాటు "యోగామంత్"గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్ ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఆ యాప్లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చన్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ యాప్ని ఉపయోగించాలన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఋషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర్ణ ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవునికి యోగ సంజీవని లాంటిది

మొదటి పేజీ తరువాయి

శిబిరాలు నిర్వహించబడ్డాయి. స్కూళ్లు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక శిక్షణా తరగతులు, అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగాంధ్ర అనే పేరును నిర్ణయించారు. యోగా ద్వారా ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ దాన్ని జీవన శైలిగా మలచుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. యోగా ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా ఉండే తత్వమని, శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం అరగంట యోగానికి సమయం కేటాయించాలి" అని సూచించారు.

జోనల్ మాస్టర్ ప్లాన్కు నివేదికలు రూపొందించాలి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ఇందుకు సుప్రీంకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సబ్ డీఎఫ్ఓ సుబ్బరాజు మాట్లాడుతూ ఆయా శాఖలు సమర్పించే నివేదికలన్నింటిని క్రోడీకరించి జిల్లా పరిధిలోకి వచ్చే ఈ రెండు ప్రాంతాల్లో వన్యప్రాణుల చట్టబద్ధత యొక్క ఎకో సెన్సిటివ్ జోనల్ మాస్టర్ ప్లాన్ ను నెలలోపు పటిష్టంగా పూర్తి చేసే విధంగా కృషి చేయాలని మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులను కోరారు. అంతకుముందుగా ఈ జోనల్ మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్న సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ డెవలప్మెంట్ హైదరాబాద్ సంస్థ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కే.జయచంద్ర జోనల్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సంబంధించి ఆయా శాఖలు దృష్టి సారించాల్సిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలికిరి 400/200 KV సబ్ స్టేషన్ నందు Diploma (EEE): BC-E -1, Diploma (ECE): OC (W) -1, Skilled ITI (Elec): OC -1, BC-E -1, OC (W) -1, Skilled ITI (Telecom): BC-A (W) -1, Shift Duties చేయుటకు అభ్యర్థులు కావలెను. పై అర్హతలు ఉన్నవారు రెండు వారాలలోపు ఈ క్రింది నెంబరుకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సంప్రదించవలెను.
B.శ్రీదేవి, A గ్రేడ్ కాంట్రాక్టర్ 9177738915

MUNICIPAL CORPORATION KADAPA

"ap'e-procurement Tender Notice. 813130 to 813155/ATO/MCK dt: 21.05.2025

S. No.	Description	No. of Works	Ecv. Rs. in lakhs
01	15th FCG	05	17.89
02	General Funds	16	22.65
	TOTAL: -	21	40.54

	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
01	20/05/2025 12.30 PM	23/05/2025 12.30 PM	23/05/2025 12.45 PM
20	21/05/2025 05.00 PM	28/05/2025 03.00 PM	28/05/2025 03.30 PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P

Commissioner,
Kadapa Municipal
Corporation, YSR District

ఆహార, వ్యాయామం, మార్పులతో గుండె జబ్బులను నివారించవచ్చును: శ్రీనివాసుల రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా కేంద్ర గ్రంథాలయము కడప నందు వేసవి విజ్ఞానం శిక్షణ కార్యక్రమంలో గుండె జబ్బులపై అవగాహన కార్యక్రమం పోస్టర్స్ ద్వారా సివి రామన్ సైన్స్ క్లబ్ కడప డివిజన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులరెడ్డి వివరించడమైనది ఈ సందర్భంగా పోస్టర్స్‌ను వివరిస్తూ దేశంలో ఏటా 15లక్షల మంది వరకూ గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని ధూమపానం, మద్యపానం, తక్కువ శారీరక శ్రమ, ఒత్తిడి, ఆందోళన మరియు అనారోగ్యకరమైన ఆహారం వంటి ఆధునిక జీవన శైలిప్రమాద కారకాలు కొరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని. 70 నుంచి 80 శాతం గుండె జబ్బులను రెగ్యులర్ చెకప్ ల ద్వారా ముందుగా గుర్తించవచ్చునని తద్వారా తొందరగా నయం చేసేందుకు వీలు ఉంటుందని చెప్పారు. విద్యార్థులచే గుండె అవగాహన పోస్టర్స్ తయారు చేయించాడు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు దేవదత్త గారు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఇప్పుడు అనేక మంది గుండె వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి గుండె పనిచేయటం ఆగిపోతే వెంటనే సీపీ ఆర్ చేయడం ద్వారా వారిని కాపాడుకోవచ్చుని చెప్పారు. అత్యంత అవసరమైన సీపీఆర్ గురించి దేశంలో 98శాతం మందికి తెలియకపోవటం బాధాకరమని, సిపిఆర్ విధానాన్ని బాలలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది లైబ్రేరియన్ యస్‌వి సుబ్రహ్మణ్యం, రికార్డ్ అసిస్టెంట్ గౌస్, రమణ, సుబ్బమ్మ, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో మురుగునీరు సమస్య

విశాలాంధ్ర-లింగాల: మండల కేంద్రంలోని లింగాల గ్రామంలో మసీద్ బజారు ప్రాంతంలో మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తూ స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. వ్యర్థాల నిర్మూలన విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఈగలు, దోమలు పెరిగి వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. మురుగునీటి దుర్వాసనతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి, మురుగునీటిని తొలగించాలని స్థానిక పంచాయతీ అధికారులను ప్రజలు కోరుతున్నారు. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: సమాజంలో బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని ప్రొటెక్షన్ ఆఫీసర్ రామలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఉదయం జగదంపల్లి అంగన్‌వాడి కేంద్రంలో జరిగిన కిశోర వికాస్ సెలవుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సెసన్- 6 నందు మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష చట్టరీత్యా నేరమన్నారు. ఈ లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై 1098 నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిర్మూలించాల్సిన ప్రధాన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలన్నారు. బేదాభిప్రాయాలను ప్రదర్శించరాదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ కుదుమల విజయమ్మ, జీఎఎస్ కె సునీత, ఎఎన్ఎం ఇందు, ఆయా, పిల్లలు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల మండలంలో హార్టికల్చర్ పథకాలపై గ్రామ సభలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల వ్యాప్తంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో హార్టికల్చర్ పథకాలపై అవగాహన కల్పించే గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. లింగాల ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఏపీఓ గంగరాజు మాట్లాడుతూ, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులు మరియు ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన సన్న, చిన్న కారు రైతులకు 25 రకాల పండ్ల తోటలు పెంచే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మామిడి, చీని, నిమ్మ, జామ, సపోటా, నేరేడు, సీతాఫలం, రేగు, కొబ్బరి, దానిమ్మ, అంజీర, అవకాడో, చింత, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల మొక్కలతో పాటు మల్లె, రోజా వంటి పూల మొక్కలను నాటవచ్చని సూచించారు. ఐదు ఎకరాలకు పైబడి భూమి ఉన్న రైతులకు కూడా హార్టికల్చర్ పథకాల్లో వెసులుబాటు కల్పించబడుతుందని వెల్లడించారు. తోటల చుట్టూ బాటర్ క్రాప్‌గా కొబ్బరి, టేకు, వెదురు మొక్కలను నాటవచ్చని, గుంతల తవ్వకం, మొక్కల సేకరణ, ఎరువులు, పురుగుమందులు, నీటి తడులు, సేద్యం మొక్కల సంరక్షణ కోసం రైతులకి బిల్లులు నెల నెలా చెల్లించబడతాయని ఏపీఓ గంగరాజు తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ గ్రామ సచివాలయాల్లో వీహెచ్ఏలను లేదా ఫీల్డ్ అసిస్టెంట్లను సంప్రదించి నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గంగరాజు, వీహెచ్ఏ పవన్ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్, రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మహానాడుకు భోజన వసతి ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 27, 28, 29న కడపలో జరిగే మహానాడుకు వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం గువ్వలచెరువు వద్ద జాతీయ రహదారి పక్కనే వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు పెద్ద ఎత్తున భోజన వసతిని ఏర్పాట్లను రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి బుధవారం సాయంత్రం స్థలాన్ని పరిశీలించారు. చిత్తూరు,అన్నమయ్య జిల్లాలనుంచి వచ్చే కార్యకర్తలకు గువ్వల చెరువులో లక్ష మంది కార్యకర్తలకుభోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. అలాగే కార్యకర్తలకు వాహనాల పార్కింగ్ భోజనాలు స్థలాలను పరిశీలించారు.పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు చంద్రమౌళి సురేందర్ రెడ్డి చిన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. దేవదర్శన్ రెడ్డి . పప్పిరెడ్డి హరినాద్ రెడ్డి. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ రేఖం ఆంజనేయులు ఆజామ్ సుభహాన్ భాష. చిట్టి రెడ్డయ్య . లోకేష్ ధనుంజయ ధర్మయ్య మల్లికార్జున వెంకటయ్య .టిడిపికి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమాన్ శోభ యాత్రలో హిందూ బంధువులందరూ పాల్గొనాలి

- విశ్వ హిందూ పరిషత్ పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లెలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న హనుమాన్ శోభ యాత్ర బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు. బుధవారం స్థానిక బెంగళూరు రోడ్డులోని ప్రెస్ క్లబ్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తారీఖున వీహెచ్పీ, బజరంగ్ దళ్, ఆరెస్సెస్ సంయుక్తంగా నిర్వహించ తలపెట్టిన శోభయాత్ర ర్యాలీలో అనుకోని సంఘటనలతో అర్ధంతరంగా ఆగిపోయిందని గుర్తు చేశారు. నూతనంగా తయారు చేయించిన హనుమాన్ విగ్రహ ర్యాలీ నిలిచిపోవడం మదనపల్లె ప్రజలకు మంచిది కాదని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా, డీఎస్పీ మహేంద్రలను కలిసి తదుపరి ర్యాలీకి అనుమతిని తీసుకోవడం జరిగిందన్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా గతంలో నిలచి పోయిన ర్యాలీని అంతకు మించి దిగ్విజయంగా నిర్వహించనున్నామన్నారు. ఈ ర్యాలీ గతంలో జరిపిన దారుల్లోనే జరుగుతుందని దీనికి అందరూ తమ కుటుంబ సభ్యులతో సహా పాల్గొని ర్యాలీ విజయవంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి బాలాజీ, మినర్వా కాఫీ మధు, రెడ్డి శ్రీనివాసులు, మురళిస్వామి, జర్మన్ రాజు, అంబూరు హేమంత్, అమర, గౌని శంకర, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు.

మైదుకూరు మున్సిపాలిటీలో స్వచ్ఛ దిశగా చర్యలు

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో మున్సిపాలిటీ ఆర్డీ ఆదేశాల మేరకు పందులను నివారించేందుకు మొదలైన కార్యాచరణ మున్సిపాలిటీ పరిధిలోని పందుల యజమానులు పెంపకం దారుల తో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి ,ఉపతహసీల్దార్ అమరేశ్వరి మెప్మా అధికారి కేజీయా జాస్మిన్ ఇతరఅధికారులు పందుల యజమానులు వారి పందులను తీసుకెళ్లాలి పందుల దొడ్డిలో ఉంచుకొని పెంచుకోవాలి అని అన్నారు. పందుల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం రెవిన్యూ అధికారులు పందుల దొడ్డి కొరకు స్థలాలు మంజూరు చేస్తారు. పందులను తీసుకెళ్లాలి అలా చేయని యెడల మున్సిపాలిటీనే పందులను పట్టించి పందుల దొడ్లకు తరలిస్తాం అన్నారు.వచ్చేది వర్షాకాలం కావడంతో పందుల వల్ల ప్రజలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని యజమానులు గ్రహించి పందులను దొడ్లకు తరలించు కోవాలి అని తెలిపారు.

సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు: ఎస్సై

విశాలాంధ్ర-వీరబల్లి: డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ఎస్ఐ నరసింహారెడ్డి అన్నారు బుధవారం స్థానిక పెట్రోల్ బంకు సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ వాహనాలు తనిఖీ లో భాగంగా టువీలర్ కు సంబంధించిన లైసెన్స్ ఇన్సూరెన్స్ వంటి పత్రాలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు వాహనాలకు సంబంధిత పత్రాలు లేకపోవడంతో పలు వాహనాలకు జరిమానా విధించారు ఈ సందర్భంగా ఎస్సై వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ ఖచ్చితంగా ఉండాలని ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ లైసెన్స్ తదితర పత్రాలు కచ్చితంగా ఉండాలన్నారు అదేవిధంగా టూ వీలర్ దారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు గ్రామాలలో గ్యాంబ్లింగ్ వంటివి జరిగితే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాయల కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా రాయల కాపునాడు నూతన తెలుగు క్యాలెండర్ బలిజ సంఘం నాయకులు ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకువెళ్లారు. ఎప్పటినుండో వైఎస్ఆర్సిపి కి వెన్ను దన్నుగా బలిజ సోదరులు పనిచేస్తున్నారని వారిపై మీ ఆదిలాభిమానాలు ఉన్నాయని, అభిమానంతో మీ పక్కన పెట్టుకున్నారన్నారు. అయితే బలిజ సోదరులు ఎన్నటికీ వైయస్ కుటుంబం వెంటే ఉంటారన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి కూడా ఏ సమస్యలు ఉన్నా నాదగ్గరికి రావాలని సమస్యల ను పరిష్కరించే దిశలో ఉంటానన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసిన వారిలో రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగుల వీరాంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి కృష్ణ తేజ, రాష్ట్ర కార్యదర్శి మూర్తి శ్రీనివాసులు, రాయల్ కాపునాడు గౌరవ సభ్యులు కావలి హరినాథ్, సర్పంచ్ పాలెం రంగనాథ్, తదితర రాయల్ కాపునాడు నాయకులు పాల్గొన్నారు.

యోగా వలన సంతృప్తికరమైన ఆరోగ్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ప్రతి ఒక్కరూ ఉదయం లేవగానే ఆరోగ్యకరంగా ఉండాలంటే యోగా తప్పనిసరిగా చేయాలని మండల విద్యాశాఖ అధికారి చక్రా నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జడ్పీ ఉన్నత బాలుర పాఠశాలలో యోగా శిక్ష తరగతులు ప్రారంభించారు. జూన్ 11న మన రాష్ట్రంలోని విశాఖపట్నంలో జరగబోవు యోగా కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని ఆయన తెలియజేశారు. యోగా ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాలని ప్రతి ఒక్కరు ఉదయం యోగ కార్యక్రమాలు చేయాలన్నారు. యోగ వల్ల ధ్యానంతో జ్ఞానం వస్తుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని ఈ యోగా కార్యక్రమాలకు అందరూ హాజరు కావాలన్నారు. జూన్ నెల 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పాల్గొంటారని అందరూ యోగ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాసులు, మండల ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, జెడ్పీ బాలుర ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

రేపు ప్రముఖ రచయిత విశ్వనాథరెడ్డి వర్ధంతి



విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరులోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో సుప్రసిద్ధ కథా రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ విమర్శ కులు, బోధకులు కేతు విశ్వనాథ రెడ్డి రెండవ వర్ధంతిని గురువారం నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు రచయిత, చరిత్రకారుడు బొమ్మి శెట్టి రమేష్ బుధవారం మీడియాకు తెలిపారు. ఉదయం 9గంటలకు వర్ధంతి కార్యక్ర మం జరుగుతుందని రచయిత చెప్పారు. తెలుగు భాషాభిమానులు, కవులు, రచయితలు, చరిత్రకారులు, విద్యార్థులు, పుర ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని బొమ్మిశెట్టి కోరారు.

దివ్యాంగు పిల్లల సర్వే ప్రారంభం

విశాలాంధ్ర-గాలివీడు: దివ్యాంగుల పిల్లలను గుర్తించుటకు ప్రభుత్వం సర్వేను ప్రారంభించిందని మండల విద్యాధికారి-2 శ్రీనువాసులు తెలిపారు. సర్వేలో 14ఏళ్ల లోపు పిల్లలను గుర్తించుట, వారిని దగ్గరలోని ప్రభుత్వం పాఠశాలల్లో చేర్చుట వారికి సంబంధించిన పథకాల గురించి పూర్తిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. దివ్యాంగులు పిల్లల్లో భాష నైపుణ్యాలు పెంపొందించుటకు ఫిజియో థెరిపీ సేవలు అందించుట, ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు ఉచిత ఉపకరణాలు అందించుట, పిల్లల పాఠశాల సంసిద్ధత అనేక విషయాలపై అవగాహన కల్పించి పిల్లలను భవిత కేంద్రం నందు చేర్పాలని తల్లిదండ్రులకు సర్వేలో సూచించారు. ఐఈఆర్పీ వి.కలందర్ పాల్గొన్నారు.

పనిచేయని బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలో మోరాయిస్తున్న బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అవస్థలలో వినియోగదారులు అందుబాటులో అధికారం లేకపోవడంతోనే వారానికి ఒకసారి నెట్వర్క్ పనిచేకపోవడం వినియోగదారులు వేరే నెట్వర్క్ లోకి మారెందుకు కొంతమంది ప్రైవేట్ నెట్ వర్క్ ఎయిర్టెల్ లోకి మారడం మరో కొంతమంది జియో నెట్వర్క్‌లోకి మారారని బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పనిచేయకపోవడంతోనే నెట్వర్క్ వర్క్ లోకి వినియోగదారులు మారిస్తున్నారు గతంలో పనిచేసిన ఓ అధికారి పదవివరణ పూర్తి కావడంతో అప్పటినుండి బిఎస్ఎన్ ఎల్ నెట్వర్క్ పనిచేయకపోవడంతోనే వినియోగదారులకు అవస్థలు తప్పడం లేదు. అదే విధంగా ప్రభుత్వ కార్యాలయానికి ప్రైవేట్ కార్యాలయానికి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ వినియోగించుకుంటున్నారు. అదేవిధంగా నిత్యం బ్రహ్మంగారిమఠానికి వివిధ రాష్ట్ర నలుమూలల ప్రాంతాల నుండి భక్తులు బ్రహ్మంగారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. నెట్వర్క్ పనిచేయకపోవడంతో వారి కుటుంబాలకు సమాచారము ఇచ్చేందుకు కూడా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పనిచేయకపోవడంతో అవస్థలు పడుతున్నారని ఇప్పటికైనా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికారులు ఈ బ్రహ్మంగారిమఠం మండలంలో బిఎస్ఎన్ ఎల్ నెట్వర్క్ పనిచేసే విధంగా చూడాలని ఆఫీసులో ఒకరిని నిర్మించాలని పలువురు ప్రజలు బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ వినియోగదారులు అధికారులకు తెలియజేస్తున్నారు.

వక్ఫ్ కమిటీ సమావేశంలో సమస్యల ప్రస్తావన

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: కడపలో బుధవారం జరిగిన వక్ఫ్ కమిటీ సమావేశంలో ఎర్రగుంట్ల మండలానికి సంబంధించిన ప లు సమస్యలను జడ్పీటీసీ సభ్యులు తమ్మి శెట్టి బాలయ్య అధికారుల దృష్టికి తీసుకె ళ్లారు. జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవిందు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ సమక్షంలో మండలంలోని చిలమకూరు గ్రామం నుండి కర్నూగుంటపల్లె, మాదన్నగారిపల్లె, కోనాపు రం గ్రామాల మీదుగా ఉప్పులూరు వరకు అధ్వాన్నంగా ఉన్న రహదారి బాగుకు చర్యలు తీసుకోవాలని తమ్మిశెట్టి కోరారు. అలా గే మండలంలోని వలసపల్లె నీటి సమస్యను పరిష్కరించాలని బాలయ్య కోరారు. సమావేశంలో సమస్యలను ప్రస్తావించిన బాలయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం.

ఇక డీలర్ వద్దే సరుకులు తీసుకోవచ్చు

- 12వాహనాలకు ఇక చెల్లు - పాత విధానంలోనే పంపిణీ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే సరుకులు ఇకపై పాత విధానంలోనే కార్డుదారులకు ఇవ్వనున్నారు. మంత్రి వర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎండీయు వాహనాల ద్వారా సరుకుల్ని ఇంటింటికీ పంపిణీ పేరుతో తీసుకొచ్చారు. కానీ ఈ విధానం వీధులకే పరిమితమైంది. అంతేకాక సరుకులు పక్కదారి పడుతున్నట్లు, కొన్ని చోట్ల ఎండీయు ఆపరేటర్ల నిర్లక్ష్య ధోరణిపై ఫిర్యాదులు వెళ్లాయి. దీనిపై పౌరసరఫరాల శాఖ ఐవీఆర్ఎస్ సర్వే చేసింది. ఇందులో 30శాతం మందికి రేషన్ అందడం లేదని తేలింది. ఈ నేపథ్యంలో ఎండీయు వాహనాల వ్యవస్థను రద్దు చేశారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇంటికి తీసుకెళ్లి ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ఎర్రగుంట్ల మండలంలో 37 చౌకదుకాణాలు ఉండగా 20,782 రేషన్‌కార్డులు ఉన్నాయి. లబ్ధిదారులంతా చౌకదుకాణం వద్దకు వెళ్లి సరుకులు తీసుకోవచ్చు. గత ప్రభుత్వం ఎండీయు వాహనాలను ఆపరేటర్లకు పది శాతం రాయితీపై ఇచ్చింది. 90శాతం ఆపరేటర్ చెల్లించేలా 2027 వరకు ఒప్పందం చేసుకుంది. ఎర్రగుంట్ల మండల వ్యాప్తంగా ప్రస్తుతం 12 వాహనాల ద్వారా సరుకులు అందిస్తున్నారు. అయితే ఆపరేటర్లకు వాహనాలను ఉచితంగా బదలాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికే సరుకులు అందించేలా ప్రణాళిక చేస్తోంది. అక్రమాలకు తావులేకుండా నూతన యాప్‌తో పర్యవేక్షణ చేయనుంది.

నేడు తిరంగా ర్యాలీకి హాజరుకానున్న మంత్రి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా త్రివిధ దళాలకు మద్దతుగా గురువారం లక్కిరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీకి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రవాణా, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా భారతదేశ త్రివిధ సాయుధ దళాల, శౌర్యం, ధైర్యం త్యాగాలను గౌరవిస్తూ ఈ కార్యక్రమం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి బస్టాండ్ నందు మూడు రోడ్ల కూడలి వరకు తిరంగా ర్యాలీ జరుగును, కావున ఈ కార్యక్రమానికి కూటమి నాయకులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని యనమల మదనమోహన్ తెలియజేశారు.

దాతలు కుటుంబాన్ని ఆదుకోండి

- తల్లి మంచానికే పరిమితం - కొడుకు రెండు కాళ్లు పనిచేయని పరిస్థితి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాలు పరిధిలోని మల్లేపల్లి పంచాయతీ ఎద్దులపల్లి గ్రామం చెందిన పెగడ వెంకటేష్ పేద కుటుంబం రెండు కాళ్లు పనిచేయని తల్లి 110సంవత్సరాలు వృద్ధురాలు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని తెలుగు రాష్ట్ర ప్రజలకు నా నమస్కారములు. నా పేరు పెగడ వెంకటేశ్వర్లు తండ్రి పేరు పెగడ వెంకటేశు కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలం ఎద్దుల పల్లి గ్రామం మా స్వగ్రామంలో నివసిస్తున్నాము. నాకు రెండు కాళ్లు లేవు మా అమ్మకు 110 సంవత్సరాలు వృద్ధురాలు గత మూడు సంవత్సరాల క్రితం ఆమె కింద పడి కాలు విరగడం జరిగింది. హాస్పటల్ మరియు మందులు ఖర్చుల నిమిత్తం ఇప్పటివరకు రెండు లక్షల 50 వేల రూపాయలు ఖర్చు అవ్వడం జరిగింది. మా అమ్మకు మొత్తం సంతానం నలుగురు అబ్బాయిలు ఒక అమ్మాయి అయితే అబ్బాయి లలో ఒక అబ్బాయి మరణించడం జరిగింది. ఒక అమ్మాయి నేనే అందరికంటే చివరి వాడిని అందరికీ పెళ్లిళ్ల అవ్వడం వలన వాళ్లు వేరే కాపురం పెట్టడం జరిగింది. ఇప్పుడు మా అమ్మ నేను మాత్రమే మిగిలి ఉన్నాము. మా అమ్మను నేనే చూసుకుంటున్నాను. మా అక్క గాని మా అన్నలు కానీ నన్ను మా అమ్మను ఎవరు పట్టించుకోవడం లేదు. నాకు వచ్చే పింఛన్ డబ్బులు మా అమ్మ మందులకు, అప్పులకు సరిపోతుం ది. మాకు ఒక పూట జరగడం చాలా కష్టంగా ఉంది. నాకు ఎక్కువ సమస్య రెండే రెండు ఉన్నవి. ఒకటి మా అమ్మ ఆరోగ్య పరిస్థితి .. అప్పుల బాధలు కావున రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు నా దీన పరిస్థితిని అర్థం చేసుకొని మనసున్న దాతలు సహాయం చేయగలరని ఎదురు చూస్తున్నాను. ఫోన్ పే నంబర్ 9346687016, కాంటాక్ట్ నెంబర్ 8309431953.

మినీ మహానాడును విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గాలివీడు: ఈనెల 24వ తేదీన మండల కేంద్రానికి సమీపంలోని శ్రీనాథ్ కళ్యాణ మండపంలో జరుగు నియోజకవర్గ స్థాయి మిని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆయన బుధవారం మండల కేంద్రంలోని టీడీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మహానాడు కార్యక్రమాన్ని ఈసారి గాలివీడు మండలంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున తరలిరావాలని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్థానిక కార్యకర్తలు చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఈనెల 27నుంచి కడపలో మహానాడు కార్యక్రమం ప్రారంభం కానున్నదని 29న జరిగే మహానాడు బహిరంగ సమావేశానికి భారీ ఎత్తున తరలి వెళ్లాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి వినతులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లెలో మురికి నీరు

- ఇదేనా స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని సోమిరెడ్డి పల్లె పంచాయతీ సచివాలయం -2 వీధి కొళాయి నీళ్లు వర్షపు నీరు రోడ్డుమీదకి రావడంతో చిన్నపిల్లలు వృద్ధాప్యంలో ఉన్న వారు బయటకు రావాలన అవస్థలు పడుతూ కొందరికి బురద నీళ్లలో నీటిలో పడి గాయాలపాలయ్యారని చిన్నపిల్లలు కూడా కిందపడుతూ గాయాలపాలు అవుతున్నారని అధికారులు పట్టించుకోకపోవడం ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్టంగా చేపడుతుందని సోమిరెడ్డి పల్లె వీధిలో బురద నీరు తప్పడం లేదని ఈ బురద నీళ్లతో ప్రజలకు అవస్థలతో పాటు దోమలు వల్ల విష జ్వరాలు డెంగు మలేరియా నమోదు అవకాశాలు ఉన్నాయని ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ సమస్యలపై పట్టించుకోని పాపాన పోలేదని సోమిరెడ్డి పల్లె ఏ వీధిలో చూసినా బుర్దమహింగనే ఉన్నాయన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు పేరుకు మాత్రమే పంచాయతీ సిబ్బంది కనీసం బ్లీచింగ్ పౌడర్ పొడవేయకుండా అధికారులు మాత్రం చూసి చున్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీళ్లను తొలగించే విధంగా చూడాలని లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతామని గ్రామస్తులు తెలిపారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలం వెంకటరెడ్డిపల్లి పంచాయితీలోని బలమైన వైసిపి వర్గీయులు గండా సుబ్బరామిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజారెడ్డి అధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు బుధవారం ఉదయం పండుగ వాతావరణంలో కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంపార్టీలో చేరారు.వైసిపి నుండి టిడిపిలో చేరిన వారిని ఒక్కొక్కరిని స్టేజి మీదకు ఆహ్వానించి రూపానందరెడ్డి, తనయులు వికాస్ రెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ వెంకటరెడ్డిపల్లి గ్రామపంచాయితీ ప్రజల అభిమానాన్ని మరవలేమన్నారు. వెంకటరెడ్డిపల్లి అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. ఎప్పుడూ మీకు అండగా ఉంటామన్నారు. పార్టీలో చేరిన వారి కోరిక మేరకు సుద్దరేవుల ఏరుకు బ్రిడ్జి ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.కోడూరు వెంకటగిరి రోడ్డు పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. గండా సుబ్బరామిరెడ్డి, రాజారెడ్డి మాట్లాడుతూ మీ దిశానిర్దేశమే మా బలం అని రూపానందరెడ్డిని కొనియాడారు. నియోజకవర్గంలో అన్ని కులమత వర్గాల వారిని కలుపుకుని అందరికీ అందుబాటులో ఉంటూ తనదైనశైలిలో రాజకీయ చతురత చూపడంలో రూపానందరెడ్డి ది అందె వేసిన చేయి అన్నారు.గండా బ్రదర్స్ అధ్వర్యంలో ఒక కిలోమీటరు మేర దారి పొడవునా తప్పెట్లతో,పెద్ద ఎత్తున పూలవర్షం కురిపిస్తూ, బాణాసంచా కాల్చి గజమాలతో ఘన స్వాగతం పలికారు.గండా బ్రదర్స్ రుచికరమైన విందు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సింగమాల విశ్వనాథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, పిఎస్ వేణు, చరణ్, గుండాల్ రెడ్డి, దాసరాజు సతీష్ కుమార్ రాజు, గంగరాజు పుష్పలత, సిఎస్ సౌభాగ్యవతి, నాగమణి, తిరుపతి శేఖర్, సుబ్బారామిరెడ్డి, సంగరాజు రవికుమార్ రాజు, యామల సిద్దేశ్వర్, కంచిరాజు రామరాజు, తళ్లం రమణారెడ్డి, ఉడుం శివారెడ్డి, చింతల రవీంద్రారెడ్డి, బసిరెడ్డి హేమేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, చమర్తి ధనంజయరాజు, పందేటి వెంకటరమణ మరాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తిరంగా ర్యాలీకి విశేష స్పందన

విశాలాంధ్ర-నందలూరు: ఆపరేషన్ సింధూర్ ఘన విజయానికి మద్దతుగా బుధవారం సాయంత్రం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన తిరంగా యాత్ర ర్యాలీలో కులమతాలకతీతంగా ప్రజలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో విశేష స్పందన లభించింది. ఈ ర్యాలీ నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లిలోని శ్రీకృష్ణ గీతా మందిరం నుండి నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వరకు కొనసాగింది. ర్యాలీలో 50 అడుగులతో జాతీయ జెండాను ఊరేగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జంగం శెట్టి సుబ్బయ్య, జంబు సూర్యనారాయణ, హిమగిరినాథ్ యాదవ్, మోడపోతుల రాము, పసుపులేటి ప్రవీణ్, చామంచి పెంచలయ్య, గంధం గంగాధర్, కొట్టే శ్రీహరి, సయ్యద్ అమీర్, ఉప్పు శెట్టి సుధీర్, పాటూరు రమేష్, నారపు శెట్టి శివ, హెబ్బి ప్రసాద్, ఆకుల చలపతి, తుమ్మాది శివ, తాటి సుబ్బరాయుడు, సురేష్, రేలంగి నరసయ్య, శ్రీనివాసులు నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, ఉపాధ్యాయులు అల్లం అశోక్ కుమార్, రైల్వే ఓఎస్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినీ మహానాడును విజయవంతం చేయండి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: టీడీపీ మినీ మహానాడు వేడుకలను గురువారం మదనపల్లి పట్టణంలో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గంలోని టీడీపీ కుటుంబ సభ్యులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని బుధవారం ఓ ప్రకటనలో కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో అతి పెద్దగా నిర్వహించుకునే పండుగ కడపలో నిర్వహిస్తున్న నేపథ్యంలో అది విజయవంతం చేసేందుకు మదనపల్లి నియోజకవర్గంలో నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

స్కౌట్స్ శిక్షణ కేంద్రం అభివృద్ధికి సహకరించండి

- మదనపల్లి సబ్ కలెక్టర్‌కు స్కౌట్స్ అధికారుల వినతి

విశాలాంధ్ర-మదనపల్లె: హార్సిలీహిల్స్‌లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం అభివృద్ధికి సహకారం అందించాలని స్కౌట్ అధికారులు మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌కు విన్నవించారు. బుధవారం సబ్‌కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. 1959 మే23న అప్పటి ఉమ్మడి ఏపీ గవర్నర్ భీమసేన్ సాచార్ హార్సిలీ హిల్స్‌లో ఈ శిక్షణా కేంద్రానికి స్థలాన్ని కేటాయించడం జరిగిందని వివరించారు. అప్పటినుండి 8జిల్లాలకు చెందిన రాయలసీమ విద్యార్థులే కాకుండా దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూడా ఇక్కడ శిక్షణ పొందడం జరుగుతోందని వారు తెలిపారు. శిక్షణ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న భవనాలు కూలిపోయే దశలో ఉన్నందున నూతన భవనాల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్కౌట్ భవనానికి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. స్కౌట్‌తో క్రమశిక్షణ పెంపొందుతుందని, బాలబటులు ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు తమ వంతు కృషికి తోడ్పాటు అందించాలని వారు విన్నవించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ హార్సిలీ హిల్స్ లోని స్కౌట్స్ అండ్ గైడ్స్ స్థలానికి సంబంధించిన వివరాలు తెప్పించుకుని దాని అభివృద్ధి కోసం తప్పక తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, జాయింట్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ మహమ్మద్ ఖాన్, బేసిక్ స్కౌట్ మాస్టర్స్ చంద్రశేఖర్ రెడ్డి, అన్వర్ బాషా, లక్ష్మీపతి, కబ్ మాస్టర్స్ భూపతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే

విశాలాంధ్ర-రామపురం: మండలంలో గల ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు పేర్కొన్నారు మండలంలోని 0 నుండి 18సంవత్సరాల వయసు గల ప్రత్యేక అవసరాల గల పిల్లలను గుర్తించి వారికి ప్రభుత్వం కల్పించే అన్ని సదుపాయాలను అన్ని సదుపాయాలను తెలియపరిచి అవగాహన కల్పించామన్నారు ప్రత్యేక అవసరాలు పిల్లల కోసం మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవిత కేంద్రంలో ప్రతి బుధవారం ప్రత్యేక అవ సరాల పిల్లలకు కావలసిన ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలన్నారు ప్రత్యేక అవసరాల పిల్లలను భవిత కేంద్రానికి పంపించాలని ఆయన పిల్లలు తల్లిదండ్రులను కోరారు. ఐఈఆర్‌టిలు జమలులఖాన్, వరలక్ష్మి పాల్గొన్నారు.

మానవత విలువలను పెంపొందించే విద్యావ్యవస్థ కావాలి

- శాస్త్రీయ విద్య కోసం ఉద్యమించాలి
- మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక విశ్వ విద్యా సంస్థల వద్ద 5వ రోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శిక్షణ తరగతులు కొనసాగించారు. ఈ క్లాసులకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ విట్టపు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్య సామాజిక, సాంస్కృతిక పరిణామానికి ప్రధాన వాహిక. ప్రతి తల్లీ తండ్రీ తమ బిడ్డలు విద్యావంతులు కావాలని, తమ కంటే ఇంకా మెరుగ్గా బతకాలని ఆశిస్తారు. విద్య జీవన వ్యవస్థలను పరిపుష్టం చేస్తుంది. విద్య భారతదేశ, రాష్ట్రాల ఆర్థిక జీవనాన్ని మెరుగు పరుస్తుంది. ప్రపంచ దేశాల్లో విద్యావంతులు అందరూ ఆయా దేశాల అభివృద్ధికి, జీవన వ్యవస్థల పునరుజ్జీవనానికి కృషి చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చే క్రమంలోను, వచ్చాక విద్యాభ్యాసానికి సంబంధించి ఒక సంస్కరణగా ఒక విప్లవంగా విద్యా విప్లవం నడిచింది. దేశ వ్యాప్తంగా విద్యా వ్యాపారం పెరిగింది. విద్యా విధానం జ్ఞాన సంబంధమైనది. విద్యలో వ్యాపార ధోరణి వుండకూడదు. ఈనాడు భారతదేశంలో గాని, మన రాష్ట్రంలో కాని ప్రభుత్వ పాఠశాలల్లో దళిత, గిరిజన, బి.సి.ల పిల్లలు, అగ్రకులాల్లోని పేదలు చదువుతున్నారనేది నిష్ఠుర సత్యం. ముఖ్యంగా ఆడపిల్లలు ఎక్కువగా చదువుతున్నారు. 10వ తరగతి నాలుగు లక్షల మంది ప్రభుత్వ బడుల్లో పాసయితే వారు ఇంటర్ మీడియట్ వరకు చదివే ప్రయత్నం చేయడం లేదు. పెంచి వారిని ప్రోత్సహిస్తున్నారు. విద్య ఈనాడు బజారులో అమ్మే సరుకులాగ మారింది. విద్యాశాఖ ప్రైవేటు విద్యకు ప్రోత్సాహం అన్నారు. ఈ రాష్ట్రంలో దేశంలో మేధావుల్ని తల్లిదండ్రులను విద్యావేత్తలను కలుపుకొని పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్నకుమార్ అశోక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రమణ తదితరులు పాల్గొన్నారు.

వీరేష్ బాబుకు పీహెచ్‌డీ ప్రదానం

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లెలోని ఆదిత్య కాలేజ్‌లో కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. వీరేష్ బాబుకు అన్నామలై విశ్వవిద్యాలయం పిహెచ్‌డి ప్రదానం చేసింది. ఆయన థీసిస్ 'స్మార్ట్ హెల్త్‌కేర్ మానిటరింగ్ సిస్టమ్' రోగి పునరా వాసంలో IoT సాంకేతికత సామర్థ్యాన్ని అన్వేషిస్తుంది. ఈ పరిశోధన రియల్-టైమ్ రోగి పర్యవేక్షణకు నూతన మార్గం సృష్టి స్తుంది. కళాశాల యాజమాన్యం డాక్టర్ వీరేష్‌ను అభినందించింది. ఈ విజయం కళాశాలకు, సమాజానికి గర్వకారణం.

అభివృద్ధి దార్శనికుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

- వర్ధంతి సభలో రెడ్డి సాహెబ్

విశాలాంధ్ర-మదనపల్లె: అతిపిన్న వయసులోనే భారతదేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టించి, దేశ భవిష్యత్తుకు, అభివృద్ధికి కీలక నిర్ణయాలను స్వాగతించిన అభివృద్ధి దార్శనికుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిసాహెబ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ 34వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పెద్ద ఎత్తున పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం బెంగుళూరు బస్టాండు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటంపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మీనాకుమారి, డాక్టర్ ఎస్‌కే బాషా, ముబారక్ ఖాన్, ఖాదర్ బాషా, నాగరాజు, మహబూబ్ పీర్, ఈశ్వరమ్మ, ఖాసిం వలి, శరత్ కుమార్ రెడ్డి, ద్వారక నాథ్ రెడ్డి, షాజహాన్ బాషా, రవీంద్ర, అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు రాజీవ్ గాంధీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ. వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి ఉపాధ్య క్షులు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతీయ యువత సాధికారత కోసం తీసుకున్న కట్టుబాట్లను, సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని, పంచాయితీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేసిన దిశగా ఆయన తీసుకున్న చర్యలను గుర్తు చేసుకున్నారు. ఆయన కలలు కన్న భారతదేశాన్ని సాధించేందుకు తన ఆదర్శాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా చైర్మన్ కుల్లాయప్ప, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్ ఖాన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, శ్యామలమ్మ, హరిప్రసాద్, శీలం గంగయ్య పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాబా సర్దార్ బుధవారం పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస ఘనంగానివాళులర్పించారు. రాజీవ్ గాంధీ సేవలు దేశానికి టెక్నాలజీ ఐటీ రంగానికి అభివృద్ధి పరచడంలో, సమాచార హక్కుచట్టం అమలుపరచడంలో, ప్రజాస్వామ్య దేశానికి పంచాయతీరాజ్ సంస్థలు అవసరం ఎంతో ఉందని గ్రహించి న గొప్ప దార్శనికుడు రాజీవ్ గాంధీ అని బాబాసర్దార్ అన్నారు. 1944 ఆగస్టు 20నజన్మించిన రాజీవ్ గాంధీ 1984 - 89 మధ్యకాలంలో భారత ప్రధానిగా పని చేశారు. ఎన్నికల ప్రచారంలో రాజీవ్ గాంధీ 1991 మే 21న తమిళనాడులోని పెరంబ దూర్ లో ఎల్టి టి ఈ ఉగ్రవాదులు మానవ బాంబును ఉపయోగించి హత్య చేసిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ హత్య కేసులో ఏడుగురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు 1999 సుప్రీంకోర్టు తీర్పున వెలవరించింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

సోలార్ విద్యుత్‌కు 5837దరఖాస్తులు

- ఇప్పటి వరకు 57 గృహాలపై ఏర్పాటు - డిప్యూటీ ఇంజనీర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విద్యుత్ శాఖ ఎర్రగుంట్ల సబ్ డివిజన్ పరిధిలో 5837 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఎర్రగుంట్ల, వల్లూరు, వీరపునా యునిపల్లె, కమలాపురం మండలాల నుండి ఈ దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు 57 మంది మాత్రమే తమనివాస గృహాలపై సోలార్ పలకలను అమర్చుకున్నారని ఆయన వివరించారు. 3కిలోవాట్ల మేర సౌర పలకలను అమర్చుకున్న లబ్దిదారులు ఒక్కొక్కరు రూ. 78 వేల మేర రాయితీ పొందారని కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక పుర పాలిక పరిధిలో మున్సిపల్ అధి కారుల కోరిక మేరకు పలు చోట్ల వీధి దీపా లను అమర్చేందుకు అవసరమైన స్థంభాలు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.40లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన వివరించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదినారా యణరెడ్డి సూచనల మేరకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు.

మహానాడు పెద్ద పండగ లాంటిది

విశాలాంధ్ర-రామాపురం: ఉమ్మడి కడప జిల్లాలో జరిగే మహానాడు టిడిపికి రాష్ట్రం లో పెద్ద పండగ లాంటిది అని టిడిపి సీనియర్ నాయకుడు గురిగింజ గుట్ట భాస్కర్ నాయుడు అన్నాడు ఈ సందర్భం గా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూమహానాడు ఈనెల 27, 28, 29తేదీల్లో జరిగే మహానాడు రామాపురం మండలం టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు టిడిపి కుటుంబ సభ్యులు మహానాడుకు రామాపురం మండలం నుండి టిడిపి కార్యకర్తలు మన అభిమాన నాయకుడు రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో అధిక సంఖ్యలో మహానాడుకు బయలుదేరాలని ఆయన కోరారు. మహానాడు మూడు రోజులు దిగ్విజయంగా జరగాలని కోరుకుంటూ మన నాయకులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి వారి ఆధ్వర్యంలో విజయవంతం కావాలని ఆయన కోరారు.

అందరి ఆరోగ్యం యోగ ఆంధ్రా లక్ష్యం

విశాలాంధ్ర - సుండుపల్లె : జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో బుధవారం అందరి ఆరోగ్యం యోగ ఆంధ్ర లక్ష్యం కార్యక్రమాన్ని ఉదయం తాహసిల్దార్ దైవాదినం, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డిలు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించబోయే యోగ ఆంధ్ర అనే కార్యక్రమం సంబంధించి అందరి ఆరోగ్యం యోగాంధ్రా లక్ష్యం అనే కార్యక్రమం సంబంధించి ఒకరోజు యోగా క్లాసు నిర్వహించడం జరిగినది. యోగా ద్వారా అందరు ఆరోగ్యంగా ఆనందంగా జీవించవచ్చున్నారు, ప్రతి ఒక్కరూ వ్యాయామంతో పాటు యోగ క్రమం తప్పకుండ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2,రవీంద్ర నాయక్,విస్తరణ అధికారి (పి ఆర్ అండ్ డి) మాస్టర్ ట్రైనర్ రాధా రాణి,రవీంద్ర పి.డి. సుండుపల్లె శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

మైనార్టీ అధ్యక్షులుగా హైదర్ వలీ

(కేడీపీ పోటో 5)

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా ములకలచెరువు కు చెందిన కె. హైదరవలిని రాయచోటి లోని కాంగ్రెస్ జిల్లా మైనారిటీ కార్యాలయములో బుధవారం డీసీసీ మైనారిటీ చైర్మన్ యన్.సయ్యద్ అలీ, ఏపీసీసీ డెలిగేట్ యస్.యండి. గౌస్ లు నియామక పత్రము అందజేసినారు. ఈ సందర్భముగా హైదర్ వలీ మాట్లాడుతు పార్టీ బలోపేతము కొరకు కష్టపడి పని చేస్తానని తెలిపారు.ఈ పదవి నాకు వచ్చుటకు సహకరించిన ఏఐసీసీ మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి కు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కు, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్.యన్.తులసిరెడ్డి కు, ఏపీసీసీ మైనారిటీ చైర్మన్ దాదా గాంధీ కు, డీసీసీ జి.భాస్కర్‌కు తంబళ్లపల్లి ఇంచార్జ్ యం.యన్. చంద్రాశేఖర రెడ్డి కు,పీసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ ఎస్.కె .బాషా కు, డీసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ సయ్యద్ హిదాయాతుల్లా హుస్సేని కు, డీసీసీ జనరల్ సెక్రటరీ పి.మహమ్మద్ అలీ ఖాన్ కు కాంగ్రెస్ నాయకులు కలిచర్ల మస్తాన్ రెడ్డి కు, పీసీసీ మైనారిటీ వైస్ చైర్మన్ ఎం డి.రఫీక్ కు, డీసీసీ మైనారిటీ సెక్రటరీ ఏ.అహ్మద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖ ఉక్కు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : విశాఖపట్నంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి బుధవారం ఉక్కు కార్మికుల కోసం చేస్తున్న ఆమరణ దీక్షలో వైయస్సార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విజయ జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ విశాఖ ఉక్కు యాజమాన్యానిది నిరంకుశ ధోరణి. డిమాండ్ల సాధనపై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలకు దిక్కులేదు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న కనికరం కూడా లేదు. దిక్కున్న చోట చెప్పుకోండనే తీరున యాజమాన్యం వ్యవహరిస్తోంది. ఇప్పటికే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట గొట్టిన యాజమాన్యం.. మరో 3 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం.అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణం. ఆనాడు స్వర్గీయ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు ఆ మహానేత బిడ్డ మా అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల కోసమని వారి న్యాయమైన కోరికలు తీర్చాలని దీక్ష చేయడం కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని మా అధ్యక్షురాలు నిరూపించార న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ జిల్లా నుండి ప్రొద్దుటూరు నియోజవర్గం సమన్వయకర్త ఇర్ఫాన్ భాష, జమ్మలమడుగు సమన్వయకర్త శివ మోహన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు సంజయ్ కాంత, కార్మిక శాఖ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఫైరోజ్ భాష పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి వైద్యుల కృషి అభినందనీయం

ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయం
జర్నలిస్టుల వైద్య శిబిరానికి విశేష స్పందన
ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాత్రికేయులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుకుల, పరుగుల జీవితంలో జర్నలిస్టులు ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో వృత్తి పరంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా వైద్య సేవలు చేయించు కోవాలన్నారు. ముఖ్యంగా పాత్రికేయుల సంక్షేమం కోసం హాస్పిటల్ సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాత్రికేయులు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి ముందుగా వైద్యుల దృష్టికి తీసుకువెళ్లి వారికి కొంత సమయం ఇవ్వాలన్నారు. ఆ సమయంలో వారు పట్టించుకోకపోతే సమస్యలపై పత్రికలో రాయాలని కోరారు. వైద్యో నారాయణ హరి అనే సూక్తికి వైద్యులు కట్టుబడి ఉంటారన్నారు. ఎక్కడో కొంతమంది చేస్తున్న తప్పులను ఎత్తి చూపడం సరైనది కాదన్నారు. ముఖ్యంగా పాత్రికేయులు, వైద్యులు సన్నిహితంగా ఉంటే సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉండదన్నారు. దీంతోపాటు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్ట్ ఏడాదికి 1250 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల వరకు వైద్య సేవలను పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే అలుపెరగని పోరాటాలను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి తో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇటీవల హాస్పిటల్ కు వచ్చిన కొంతమంది జర్నలిస్టుల రిపోర్టులను పరిశీలించడం జరిగింది అన్నారు. కొంతమేరకు రిపోర్టులు తేడాగా వచ్చాయన్నారు. వారి సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ వైద్య శిబిరంలో జర్నలిస్టులకు గుండె, కిడ్నీలు, రక్త పరీక్షలు వీటితోపాటు మరికొన్ని పరీక్షలు నిర్వహించమన్నారు. చాలామందికి వారు చేసే వృత్తిలో ఒత్తిడికి గురవుతున్నట్లు రిపోర్టులు వచ్చాయన్నారు. వారి సంక్షేమం కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. అంతకుముందు వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి రామ సుబ్బారెడ్డికి హాస్పిటల్స్ సూపర్డెంట్ శాలవాతో ఘనంగా సత్కరించారు. అడిగిన వెంటనే జర్నలిస్టులకు వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హబీబ్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఐసి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సుబ్బ నరసింహులు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఓబులేసు, కోశాధికారి సునీల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి తుపాకుల సురేష్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి గణేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణ్, తాలూకా కోశాధికారి పాలెంపల్లి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, సీనియర్ జర్నలిస్టులు దార్ల శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున, జర్నలిస్టులు సురేంద్ర, ప్రశాంత్, డేవిడ్, ఇరువురి శివయ్య, మధు, నరసింహ, దుర్గయ్య, అనిల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం..

జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో రాజంపేట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు మండలాల నుండి వర్కింగ్ జర్నలిస్టులు సుమారు 100 మందికి పైగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. గుండె, కిడ్నీలు, షుగర్ వీటితోపాటు మరి కన్నిటికి వైద్య పరీక్షలు చేసుకుని వైద్యుల సూచనలు, సలహాలు తీసుకున్నారు.

యోగాతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : యోగా చేయడం వల్ల శరీర దృడత్వంలో పాటు ఆత్మ విశ్వాసం, ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఎంపీడీవో మనోహర్రాజు అన్నారు బుధవారం స్థానిక పీవీసీ ఉన్నత పాఠశాల ఆవరణలో యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా అధికారులు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంట పాటు అధికారులు యోగాసనాలు వేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమాన్ని మనం సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిత్యం యోగా చేడయం వల్ల ఎంతో మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పొందవచ్చునని సూచించారు. ప్రస్తుత సమాజంలో మానవుడికి ఒత్తిడి రోజురోజుకు పెరిగిపోతుందని, ఇలాంటి తరుణంలో యోగా ఓ చక్కటి పరిష్కారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రవీంద్రనాథ్, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ వ్యాధి మూడు పద్ధతుల ద్వారా నియంత్రణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: వందరోజుల టీబీ వ్యాధి క్యాంపెయిన్ను సద్వినియోగం చేసుకుందామని చింతపర్తి పీహెచ్‌సీ హెల్త్‌ఎడ్యుకేటర్ మహమ్మద్ అన్నారు. బుధవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలోని ఆరోగ్యకేంద్రంలో వందరోజుల టీబీ వ్యాధి క్యాంపెయిన్పై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సదస్సుకు హాజరైన కాలనీవాసులను ఉద్దేశించి మహమ్మద్ రఫి మాట్లాడుతూ టీబీవ్యాధిని మూడు పద్ధతుల ద్వారా నియంత్రణ ఎలా చేయవచ్చో తెలియజేశారు. వ్యాధిని గుర్తించడం ఎలా. వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన వైద్యసేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నౌషాద్, అశాకార్యకర్తలు, ఇందిరమ్మకాలనీ ప్రజలు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, మాజీ భారత ప్రధాని,భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసిరెడ్డి కీర్తించారు. బుధవారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 1985 నుంచి 1991 వరకు 6 సంవత్సరాల పాటు ఏఐసీసీ అధ్యక్షులుగా,1984 నుంచి 1989 వరకు 5 ఏళ్ల పాటు భారత ప్రధానిగా అటు కాంగ్రెస్ పార్టీకి, ఇటు దేశానికి రాజీవ్ ఎనలేని సేవ చేశారన్నారు. జాతి నిర్మాణం లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ట వయో పరిమితిని 21 ఏండ్ల నుంచి 28 ఏండ్లకు తగ్గించిన యువత పక్షపాతి రాజీవ్ అన్నారు. స్థానిక సంస్థల లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారితకు కృషి చేసిన మహిళా పక్షపాతి అన్నారు. 73,74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన దార్శనికుడు రాజీవ్ అని తులసి రెడ్డి కీర్తించారు. దేశంలో ఎలెక్ట్రానిక్ , సమాచార విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ అనిఅన్నారు. 1991 మే 21 న తమిళనాడు లోని శ్రీ పెరంబదూర్ వద్ద ఉగ్రవాదుల దురాగతానికి రాజీవ్ గాంధీ బలై పోయారని, అందుకే మే 21 ని ఉగ్రవాద వ్యతిరేక దినంగా జరుపుకుంటున్నామని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, పెండ్లి మర్రి మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య,వేమా రాజా, మదార్,రవి, సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ చూపాలి: ఎంపీపీ

విశాలాంధ్ర- పులివెందుల: మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చొరవ చూపాలని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి అధికారులకు సూచించారు. వేముల మండల పరిషత్ సభాభవనంలో బుధవారం ఆమె అధ్యక్షతన ఎంపీడీవో రాధాకృష్ణవేణి మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే వర్షాలు పడుతున్నాయన్నారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతంలో వివిధ రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. జెడ్పీటీసీ, ఎంపీపీ నిధులతో మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను సిద్దం చేయాలని ఆదేశించారు. అలాగే మండలంలో జరిగిన అభివృద్ధి వివరాలను ఆయాశాఖల అధికారులు వివరించారు. సమావేశంలో మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రుణాలను క్రమబద్ధీకరించాలి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఒక్క రూపాయి భారం పడకుండా పంట రుణాలను క్రమబద్దీకరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బ్యాంక్ అధికారులకు సూచించారు. స్థానిక ఎస్‌బిఐలో బుధవారం పంట రుణాల రెన్యువల్స్ విషయమై ఆయన బ్యాంక్ మేనేజరుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది రైతుల పంట రుణాల క్రమబద్ధీకరించే సమయంలో డబ్బులు చెల్లించినా బ్యాంక్ అధికారులు రెన్యువల్ చేయలేదన్నారు. బ్యాంక్ అధికారుల తప్పిదం రైతులపై నెట్టకూడదన్నారు. ఈ విషయమై ఆయన కడప రీజినల్ మేనేజరుతో ఫోన్ ద్వారా చర్చించారు. పంట రుణాల క్రమబద్ధీకరణ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దని, రూపాయి కూడా భారం పడకుండా పంట రుణాలను క్రమబద్దీకరించాలని ఆయన సూచించారు. అలాగే రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్, ఆర్బీఐ మార్గదర్శకాలు ప్రకారం రుణాలు పెంచి చేయవలసిందిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు..

పిచ్చమ్మ ఇంటిని కూల్చినవారిని కఠినంగా శిక్షించాలి

కడప తహసిల్దార్ కు బాధితులతో కలిసి విన్నవించిన సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ

విశాలాంధ్ర-కడప రూరల్ : నాలుగేళ్ల కిందట నాలుగు లక్షల రూపాయల అప్పు తీసుకున్న పాపానికి వడ్డీల మీద వడ్డీలు వేసి ఫోర్జరీ డాక్యుమెంట్లు తో పన్నులు, కరెంట్ బిల్లు మార్చుకొని శివానందపురం పిచ్చమ్మ ఇంట్లో సామాన్లను కాజేసి, ఇంటిని జెసిబితో కూల్చివేసి నేలమట్టం చేసిన బాల గురవయ్య తదితరులపై కఠిన చర్యలు చేపట్టాలని, నిరాశ్రయులైన వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబాన్ని సత్వరమే ఆదుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ డిమాండ్ చేశారు. బుధవారం కడప తాహసిల్దార్ నారాయణ రెడ్డికి నిరాశ్రయులు,బాధితురాలు పిచ్చమ్మ, కూతురువెంకటసుబ్బమ్మ, కుమారుడు వెంకటసుబ్బయ్య, లతో కలసి సిపిఐ నాయకులు వెంకట శివ, భాగ్యలక్ష్మి లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ కడప మండల పరిధి, 15 వ డివిజన్లోని శివానందపురంలో భూమన పిచ్చమ్మ పై దాడి చేసి నివాసముంటున్న ఇంటిని బుధవారం ఉదయం అర్ధాంతరంగా కాల్ మనీ వడ్డీ వ్యాపారస్తులు బాల గురవయ్య తదితరులు జెసిబి తో కూల్చివేసి ఇంటిని నేలమట్టం చేయడం దుర్మార్గకరమన్నారు. దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబం ఇందిరమ్మ ప్రభుత్వ హాయంలో ఇచ్చిన ఐదు సెంట్ల స్థలంలో ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తు మనమరాలి పెళ్లి కోసం నాలుగేళ్ల కిందట నాలుగు లక్షలు అప్పు చేసి అక్రమార్కుల చేతిలో నిట్ట నిలువునా మోసపోయారన్నారు. శివానంద పురానికే చెందిన బాల గురవయ్య వారి కుమారులు తరచుగా పిచ్చమ్మ ఇంటికి వస్తూ ఇంటి డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు ,రేషన్ కార్డులతో సహా వారి డాక్యుమెంట్లను కాజేసి పిచ్చమ్మ కుటుంబానికే తెలియకుండా ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేసుకుని మున్సిపల్ ఇంటి పన్ను లను కరెంట్ బిల్లును మార్చుకొని ఐదు సెంట్ల ఆస్తిని మొత్తం కాజేయాలని కుట్ర పడటం దారుణమన్నారు. ఈనెల 18న ఆదివారం దాదాపు పదిమంది పిచ్చి మా ఇంటి పై దాడి చేసి ఇంట్లో టీవీ ని పగలగొట్టి, కూతురు వెంకటసుబ్బమ్మ మొబైల్ ఫోన్ (సెల్లు)ను పగలగొట్టి ఇంట్లో సామాన్లు అన్నిటిని లగేజీ ఆటలో తరలించకపోయి ఆ సామాన్లు అన్నిటినీ కాజేశారన్నారు. ఇంటికి బీగమేసినప్పటికీ వృద్ధురాలు పిచ్చమ్మ వారి కూతురు పెరాలసిస్ పేషెంట్ వెంకట సుబ్బమ్మ ఇంటి వద్ద ఎండలో వానలో తిని తినక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పోలీసులు, ప్రభుత్వం న్యాయం చేస్తారని ఎదురు చూశారన్నారు. సోమవారం కడప ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చినప్పటికీ మూడు రోజులుగా న్యాయం జరగకపోగా బుధవారం పొద్దున్నే 8 గంటల ప్రాంతంలో పిచ్చమ్మ పై దాడి చేసి జెసిబి తో ఇంటిని నేలమట్టం చేయడం దుర్మార్గం దారుణమన్నారు. అర్ధరాంతరంగా నిలువ నీడ కోల్పోయిన దళిత వృద్ధురాలు పిచ్చమ్మ కుటుంబానికి వెంటనే న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పిచ్చమ్మ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఆ కుటుంబం కడప తాహసిల్దార్ కార్యాలయ వరండాలో, ప్రాంగణంలోనే ఉంటారన్నారు. ఈ అమానుష ఘటనపై నిందితులను కఠినంగా శిక్షించి బాధితులను ఆదుకోవాలని, లేకపోతే ఆందోళన చేపడుతామన్నారు.

భాగవత సప్తాహం - మోక్ష ప్రాప్తికి మార్గం

విశాలాంధ్ర-తొండూరు: భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గమని రాజ్య సభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం తొండూర్ మండలం, అగుడూరు శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం లో జరిగిన భాగవత సప్తాహం కార్యక్రమం లో తులసి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు. ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీ మద్ భాగవతం అన్నారు .ప్రహ్లాదుడు, ధ్రువుడు, అంబరీషుడు,ముచికుందుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాధించే మోక్ష శాస్త్రమే భాగవతం అని వివరించారు. కార్యక్రమంలో భాగవతులు బాలకృష్ణారెడ్డి, చంద్ర మౌలీశ్వర్ రెడ్డి, రఘురామి రెడ్డి,సుధాకర్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగ రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబొరేటరీ తనిఖీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల:నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య గురువారం తనిఖీ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ను ఈ నెలలో ఏమైనా మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అయినాయా అని వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పనిసరిగా ప్రతి గ్రామాన్ని ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవాలని ఒకవేళ ఎవరికైనా జ్వరం ఉన్నట్లయితే మలేరియా, డెంగ్యూ రక్తపరీక్షలు నిర్వహించి ల్యాబ్ కు అందజేయాలని, మలేరియా కానీ డెంగ్యూ కానీ నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత సూపర్వైజర్ కు మరియు వైద్యాధికారికి తెలియజేయాలని, నరేష్ తెలియజేయడమైనది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పులివెందుల: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి ఖాజామొయిద్దీన్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని హెల్త్ సెంటర్లో వైద్యులు స్నేహ ప్రత్యూష, శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్యలతో ఆయన సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని కాబట్టి నీరు నిల్వలు ఉండే అవకాశం ఉందన్నారు. కాబట్టి దానివల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందరూ జాగ్రత్తగా ఉండి ఫీవర్ సర్వేలు లార్వా సర్వేలు నిర్వహించి ఎక్కడైనా జ్వరాలు వచ్చినట్లయితే నాకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ కు వైద్య సిబ్బంది తెలియజేయాలని వైద్యాధికారులకు డాక్టర్ ఖాజా మొద్దీన్ తెలియజేశారు. వర్షాకాలం మొదలు అవుతుంది కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి అని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చి రక్తపరీక్షలు చేయించుకొని వ్యాది నిర్ధారణ చేయించుకొని చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు

- నిజమైన కార్యకర్తలకు న్యాయం
- మినీ మహానాడులో దేశం నేతలు బీద రవిచంద్ర, శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేస్తే, కడప ఎమ్మెల్యే అంజద్ భాష, కార్పొరేషన్ మేయర్ కడపను సర్వనాశనం చేశారని దేశం నేతలు బీద రవిచంద్ర, శ్రీనివాసరెడ్డిలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నగరంలోని మద్రాస్ రోడ్ లో రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన కడప నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర వేదికపై మాట్లాడుతూ కడపలో టిడిపి గెలవకపోయినా చంద్రబాబు నిధులు ఇచ్చారని ఆయన గతాన్ని గుర్తు చేశారు. కడపను అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పి, గెలిచిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి పట్టుబట్టి సీఎం నుండి అభివృద్ధి పనులకు రూ.80కోట్ల నిధులు తెచ్చారని, కడప నీటి సమస్య శాశ్వతంగా తీర్చేందుకు రూ, 500కోట్లు తెచ్చేలా చంద్రబాబుతో ఎమ్మెల్యే చర్చించారని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నదే ఆమె లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని అన్నారు. నామినేటెడ్ పదవుల నియామకాల్లో కడపకు ప్రాధాన్యత ఇచ్చేలా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మూడు దశాబ్దాలకు పైగా ఎగరని టిడిపి జెండాను రెపరెపలాడించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండు బ్రిడ్జిలు నిర్మాణానికి జీవోలు తెచ్చామని, టెండర్లు జరగాల్సి ఉందన్నారు. గతంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలు ఎందుకు చేయలేకపోయాయని ఆయన ప్రశ్నించారు. 2014లో బుగ్గ వంక పనులు చేస్తే, రాద్ధాంతం చేసి అడ్డు తగిలారని అన్నారు. అపరిశుభ్రత నెలకొన్న అప్పటి బుగ్గ వంక, శుద్ధి చేయబడ్డ ఇప్పటి బుగ్గ వంకను స్క్రీన్ పై చూపిస్తూ, మాకు మా పనులు ఏమీ లేవని, కడప అభివృద్ధి తమ లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవాలని ఎంతమంది టికెట్ ఆశించినా ఒక్కరికే అవకాశం వస్తుందన్నారు. టిడిపిలో ఉండి ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలన్న నాయకుని చరవాణి సంభాషణలు, స్క్రీన్ పై చూపించి, ఇటువంటి పార్టీ ద్రోహులను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఎటువంటి చర్యలు తీసుకుంటారు అని బీద రవిచంద్రను చూస్తూ చెప్పారు. ఇటువంటి దుష్ట శక్తులు నా రాజకీయ చరిత్రలో ఎన్ని చూసా అన్నారు. 9 ఏండ్లు ఒకరు ఎమ్మెల్యే, మరొకరు మేయర్గా అవినీతి చేశారని, కార్పొరేషన్ లో జరిగిన అవినీతిపై విచారణ కోరతామన్నారు. ఇన్చార్జులు డివిజన్లో పనులు చేయాలని, ప్రజల్లో ఉండాలన్నారు.

ప్రస్తుత కార్పొరేటర్ల అవినీతిని ఎండగట్టాలని, ఇన్, చార్జీలుగా ఉంటే టికెట్ ఇవ్వను గాక ఇవ్వను అని తేల్చి చెప్పారు. కష్టపడ్డ కార్యకర్తలకు తప్పక న్యాయం జరుగుతుందన్నారు. మహానాడు మూడు రోజులు కడప పసుపుపయంగా మారుతుందని, విచ్చేసే ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, ఎన్నారై లు అందరినీ గౌరవించి, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. జగన్ ఎక్కడ ఉన్నా మహానాడు వైభవాన్ని చూడాలని చమత్కరించారు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ టిడిపి కండువాలు వేసుకుని, వైసీపీ నాయకులతో చేతులు కలిపి, ఆ పార్టీకి ఓటు వేయాలని చెప్పడం పార్టీకి ద్రోహం చేయడమే అన్నారు. అటువంటి వారిని పార్టీలోకి రానివ్వకుండా, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉండి, అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. అధికారంలో

ఉండి ఆస్తులు పెంచుకున్నారు తప్ప, కడపకు చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి పనులకు టెంకాయలు కొట్టి శంకుస్థాపనలు చేసి, పనులు చెయ్యక, వారు ఆర్థికంగా ఎదిగాడని, వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి, అభివృద్ధి చేసి చూపిస్తానని చెప్పారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్, హరి ప్రసాద్ మాట్లాడుతూ కడపలో మహానాడు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. గత పాలనలో వేధింపులు, అరెస్టులకు గురయ్యామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రాదన్న ఉద్దేశంతోనే నారా లోకేష్ యువ గళం పాదయాత్రను అడ్డుకోవాలని చూశారన్నారు. ప్రజా వ్యతిరేక పాలనతో విసిగిన ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు బయట ఉంటే, పార్టీకి ద్రోహం చేసే వారు లోపల ఉన్నారని, ఇది గ్రహించి నిజమైన కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని, కార్యకర్తల ఆవేదనను వ్యక్తం చేశారు. కష్టపడ్డ వారికి తప్పక పదవులు వస్తాయన్నారు. ముందుగా వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి దేశం నేతలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి కుసుమకుమారి, డివిజన్ ఇన్చార్జిలు, బూత్ ఇంచార్జీలు, యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి: భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు సంబంధించి అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికీ అప్పుడు సమాచారం ఇస్తూ ఉంటుందని, జిల్లా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసులు జారీ చేసే సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఓ ప్రకటనలో తెలియజేశారు. చెరువులు, కుంటలు, నదులు, కాలువలు, ఇతర జలాశయాలను నిరంతరం పోలీసు అధికారులు పర్యవేక్షించాలన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, నీటి వనరుల దగ్గర పిల్లలు వెళ్లకుండా చూడాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. నీటిలో దిగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలన్నారు. వరదలు వచ్చే అవకాశం ఉంటే, గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు అందించడానికి ఏర్పాట్లు చేయాలని (ఉదాహరణకు, మైకులు, మొబైల్ సందేశాలు) చెప్పారు. ప్రజలను తరలించాల్సిన అవసరం ఏర్పడితే, సురక్షితమైన ఆశ్రయ కేంద్రాలను లేదా ఎత్తైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు.

తహసీల్దార్ కార్యాలయం నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర-కొండాపురం: తహసీల్దార్ నూతన కార్యాలయం భవనంను బుధవారం జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి సోదరుడు మండల ఇంచార్జ్ శివనారాయణ రెడ్డి తహసీల్దార్ గురప్ప తో కలిసి వేద మంత్రాల సాక్షిగా సంప్రదాయబద్ధంగా పాలు ప్రొంగించి, పూజ చేసి ప్రారంభం చేశారు. గండికోట రిజర్వాయర్ నిర్మాణం వల్ల మండల కేంద్రమైన కొండాపురంలోని తాసిల్దార్ కార్యాలయం గుంపునకు గురైనది. దీంతో తాత్కాలికంగా కొండాపురంలోని పాత స్టేట్ బ్యాంకు నందు గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయ నిర్వహణ కొనసాగుతుంది. ఈ కార్యాలయం ప్రధాన రహదారికి దూరంగా ఉండడం, సరైన రవాణా మార్గం లేకపోవడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయంపై శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ భూపేష్ రెడ్డి చొరవతో ప్రజలకు

అందుబాటులో ప్రస్తుతం గ్రామ సచివాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండల రిసోర్స్ సెంటర్ ల భవన సముదాయం ల వద్ద ఖాళీ గా ఉన్న ప్రభుత్వం భవనంను తహసీల్దార్ కార్యాలయంగా మార్పు చేశారు. దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నాగ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ లు మీనా కుమారి, పద్మావతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహేశ్వర రెడ్డి, గండ్లూరు శంకర్ రెడ్డి, పి.అనంతపురం రామ లింగారెడ్డి, లావనూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, స్థల సమస్యలపై చర్చ

విశాలాంధ్ర-లింగాల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకంలో అవినీతి, ఆసుపత్రి స్థల సమస్య, రైతుల సమస్యలు, రేషన్ కార్డుల జారీ వంటి అంశాలపై చర్చించారు. ఎంపీటీసీ కో-ఆప్షన్ సభ్యుడు రసూల్, ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు అవినీతికి పాల్పడుతున్నారని ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వైద్యాధికారి సుభాషిణి మాట్లాడుతూ, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాంకేతిక ల్యాబ్ నిర్మాణానికి స్థలం కొరత ఉందని, ఆసుపత్రి స్థలంలో పాల డైరీ నిర్మించారని తెలిపారు. ఆ స్థలాన్ని ఖాళీ చేయించి ఆసుపత్రికి స్వాధీనం చేయాలని తహశీల్దార్ ఈశ్వరయ్యకు విన్నవించారు. దీనికి స్పందించిన తహశీల్దార్, ఆ స్థలం ఆసుపత్రిదేనని, ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తహశీల్దార్ ఈశ్వరయ్య మండలంలో జరుగుతున్న రి సర్వే గురించి వివరిస్తూ, రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని, అడంగల్ సమస్యల వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా మాన్యువల్ పద్ధతిలో పరిష్కరిస్తున్నామని చెప్పారు. అలాగే, కొత్త రేషన్ కార్డుల జారీలో సచివాలయ సిబ్బంది మ్యారేజ్ సర్టిఫికేట్ డిమాండ్ చేస్తూ దరఖాస్తుదారులను వెనక్కి పంపుతున్నారని, ఇది సరికాదని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మ్యారేజ్ సర్టిఫికేట్ అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని దరఖాస్తులనూ స్వీకరించాలని డిజిటల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అన్ని సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే, ఆర్ అండ్ బి, ఉద్యాన, ఇరిగేషన్, విద్యుత్, వెలుగు విభాగాల నుంచి అధికారులు ఈ సమావేశానికి హాజరు కాకపోవడంపై పలువురు విమర్శలు వ్యక్తం చేశారు. సంవత్సరానికి ఒకసారి జరిగే ఈ సమావేశాలకు కూడా హాజరు కాకపోవడం దారుణమని అభిప్రాయపడ్డారు.

ఉచిత కంటి వైద్య శిబిరం వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-సంబేపల్లె: సంబేపల్లె పోలీస్ స్టేషన్‌లో రాయచోటి చెందిన అగర్వాల్ కంటి వైద్య బృందం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు. పోలీస్ స్టేషన్లో సిబ్బందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి సరిపడే అద్దాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి కంటి చూపు ఎంత అవసరమని తెలిపారు. మనిషి అవయవాలలో కంటికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన ఆవశ్యకత

ఉందన్నారు వయసు పైబడిన ప్రతి ఒక్కరికి దృష్టిలోపం వచ్చే అవకాశం ఉందన్నారు. ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాలను వినియోగిం చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ కంటి వైద్య బృందం వీరాంజనేయులు, ఆఫ్ నాన్ హెడ్ కానిస్టేబుల్ బాదుల్లా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.